RL leaflet telugu - andhra pradesh 17.2 x 11.2inch (finish size: 8.6 x 11.2inch) 05/06/2017

**బహిరంగ**
**మలవిసర్జనను ఇకనైనా ఆపండి**

## ఆధ్యాత్మిక నాయకులిస్తున్న చిరు సందేశం

శుచి శుభ్రత దేవుడికి ఎంతో ఇష్టం. పరిశుభ్రత, ధ్యానం, దైవత్వమన్నది కలిసి ఉండాలి. ఆలయాలు, ప్రార్థన మందిరాలు సందర్శించే సమయంలో మనసును ఎంత పవిత్రంగా ఉంచుకుంటామో అక్కడి పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి. పరిశుభ్రమైన భారత దేశం (స్వచ్ఛ్ భారత్) సాధించేందుకు రకరకాల మతాలు, నమ్మకాలు కలిగిన వాళ్లంతా పౌరసమాజంతో మనసా వాచా కలిసి రావాలి. మన మనస్సులే కాదు మన పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండేలా చూడాలి.

## తమ గ్రామాన్ని ఎలా సంరక్షించుకోవాలో ప్రతీ నిజమైన నాయకుడికి తెలుసు!

మరుగుదొడ్డి ఉపయోగించిన ప్రతీసారి ఈ పనులు చేయమని మీ గ్రామస్తులకు తెలియజేయండి

1. మలం అంటుకోకుండా ముందుగానే మరుగుదొడ్డి కుండిపై కొంచెం నీళ్లు పోయండి.



2. కుండిపై ఉన్న మెట్ల మీద మీ పాదాలు మోపండి.



3. మీ పని అయిన తర్వాత కుండిలో మలం ఏమి లేకుండా నీళ్లు బాగా పోయండి.



4. సబ్బుతో మీ చేతులు శుభ్రంగా కడుక్కోండి.



### త్రాగే నీరు తెచ్చుకొని, నిల్వ చేసి వాడుకునే విధానం

**చేయకూడనివి** | **చేయాల్సినవి**



అపరిశుభ్ర ప్రదేశాల నుంచి నీళ్లు తీసుకోవద్దు



నీళ్లు పట్టడానికి ముందు బిందెను శుభ్రంగా కడగండి



నీటి పాత్రలను మూతల్లేకుండా, అపరిశుభ్రమైన చోట్ల ఉంచకండి.



నీటి పాత్రలపై ఎప్పుడూ మూతలు పెట్టండి



నీళ్ల కుండలో వేళ్లు ముంచకండి



నీటి పాత్రలను శుభ్రంగా ఉండే ఎత్తైన చోటు ఉంచండి

**ఈ పనులు చేయడానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోండి**



వంట చేయడానికి ముందు



శిశువుకు పాలిచ్చే ముందు



తినడానికి ముందు

**ఈ పనులు చేసిన తర్వాత సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోండి**



మరుగుదొడ్డికి వెళ్లివచ్చిన తర్వాత



శిశువు మలం శుభ్రం చేసిన తర్వాత



చెత్తపారేసిన తర్వాత, శిశువుల మలం తొలగించిన తర్వాత





# పరిశుభ్రత దైవత్వంతో సమానం



పరిశుభ్రత, ఆధ్యాత్మికత అనేవి మానవుల్లో ఉండే సహజ లక్షణాలను తెలిపే విలువలు. ఆధ్యాత్మిక ప్రగతి, పవిత్రను పరిశుభ్రతకు చిహ్నాలుగా చెప్పుకోవచ్చు.

ప్రతిదాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడమంటే మనల్ని మనమే కాదు, మన చుట్టుపక్కల ఉన్నవారిని, మన పరిసరాలను జాగ్రత్తగా సంరక్షించుకోవడమే. మనల్ని మనమే కాదు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమన్నది మంచి అలవాటు.

శరీరం పరిశుభ్రంగా ఉంటే మనస్సు పవిత్రంగా ఉంటుంది, దాంతో మన మనస్సుల్లో నైతిక, ఆధ్యాత్మిక స్థాయి పెరుగుతుంది, తద్వారా అది మనల్ని దైవానికి దగ్గరగా చేర్చుతుంది.

ఆలయాలు, ప్రార్థనా మందిరాలు మనసుకు సాంత్వన చేకూర్చే ప్రదేశాలు.పవిత్రమైన మనస్సుతో, భక్తిభావంతోజనాలుఅక్కడికి వస్తుంటారు.ఆ ఆధ్యాత్మిక వాతావరణం ప్రశాంతత చేకూర్చుతుంది. అలాంటి చోట కేవలం మనసులు, ఆలోచనలు మాత్రమే పవిత్రంగా ఉంటే సరిపోదు. భగవన్నామస్మరణతో మారుమోగే అట్టి ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంటేనే వాటికి సార్థకత. దాని కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలి. పూజలు, ప్రార్థనలు మాత్రమేకాదు శుచి, శుభ్రత కూడా దైవానికి ఇష్టమైనవే.ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, వాటి చుట్టుపక్కలఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మనం బాధ్యత.




చెత్తకుండీలు ఉపయోగించండి





ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లను ఉపయోగించడమే కాదు వాటి నిర్వహణకుకూడా తగురీతిన సాయం చేయాలి.ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లోని భోజనశాలల్లో భోజనంచేయడానికి ముందు సబ్బుతోచేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలి.

